విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తిరుపతిలో పలు కార్యక్రమాలలో పాల్గొనుటకు విచ్చేయనున్న నేపథ్య ంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాల లో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఇంచార్జి మంత్రి, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వి.అనిత, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీష నర్ మౌర్య లతో కలసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పరిశీ లించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదని అధి,కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ముఖ్యమంత్రి తిరుపతి రాక



విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఈనెల 26న (నేడు) రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేయనున్నరని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న ఉదయం 8.10 గంటలకు ఉండవల్లి నుండి హెలికాఫ్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 9:35 గంటలకు తిరుపతి ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి ఉదయం 10.05 గంటలకు సంస్కృత విద్యాపీఠానికి చేరుకునీ 12 గంటల వరకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.10 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకొని జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 1.35 గంటలకు బైరాగి పట్టెడ లోని (మీడియా కోఆర్డినేటర్) శ్రీధర్ వర్మను తన గృహంలో కలవడానికి వెళ్తారు. ఈ కార్యక్రమ అనంతరం 2.05 గంటలకు ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకొని ఉండవల్లి తిరిగి ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

లడ్డూ విక్రయ కేంద్రంలో..

టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

- లడ్డూ నాణ్యత, సౌకర్యాలపై భక్తుల నుండి స్వయంగా అభిప్రాయాలు తెలుసుకున్న చైర్మన్
- టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని శ్రీవారి లడ్డూల విక్రయ కేంద్రంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వయంగా కౌంటర్ వద్దకు వెళ్లి లడ్డూల జారీ విధానాన్ని, సిబ్బంది పనితీరు, లడ్డూ బరువును తనిఖీ చేశారు.అనంతరం లడ్డూ కౌంటర్ లోని కియోస్క్ యంత్రం వద్ద దర్శనం కాని భక్తులకు ఆధార్ నమోదు ద్వారా యూపీఐ చెల్లింపు చేసి లడ్డూలు పొందే విధానాన్ని పరిశీలించి భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత బూందీ పోటుకు వెళ్లి బూందీ తయారీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించడంలో భాగంగా లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలు, 8 వేల కళ్యాణోత్సవ లడ్డూలను భక్తులకు విక్రయిస్తోందని తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా లడ్డూల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. లడ్డూల నాణ్యత, రుచి, క్యూ లైన్లలో వేచి ఉండే సమయం తగ్గించడం వంటి సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో లడ్డూల ఉత్పత్తిని పెంచి కౌంటర్ల వద్ద త్వరితగతిన భక్తులు లడ్డూలు పొందే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.ఈ తనిఖీల్లో చైర్మన్ వెంట శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పోటు పేష్కార్ ముని రత్నం, ఇతర అధికారులు ఉన్నారు.

తిరుమలకు పోటెత్తిన భక్తులు

శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలకు భక్తుల రద్దీ పెరిగింది. తిరుమలకు భక్తులు పోటుఎత్తడంతో శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం పడుతుంది. శిలాతోరణం వరకు కొనసాగుతున్న భక్తుల క్యూ లైన్ ఉంది. తిరుపతి అలిపిరి దగ్గర భారీ ట్రాఫిక్ జామ్ అయింది. అలిపిరి చెక్ పాయింట్ దగ్గర పెద్ద ఎత్తున వాహనాలు బారులు తీరాయి. శ్రీవారి దర్శనానికి కంపార్ట్మెంట్ లన్నీ నిండి వెలుపల క్యూ లైన్ లో భక్తులు వేచి ఉన్నారు. వరుస సెలవులు వైకుంఠ ఏకాదశి. నూతన సంవత్సర రద్దీ టిటిడి భక్తులకు పలు సూచనలు చేస్తుంది. తిరుమలలో రద్దీ పెరిగి వరుస సెలవులు రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకి తరలివస్తున్నారు. జనవరి 10వ తేదీ వరకు ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉందని టిటిడి అంచనా వేస్తుంది. చాలా కాలం తర్వాత ఈ స్థాయిలో రద్దీ ఒక్కసారిగా పెరిగింది ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. ఈరోజు ఉదయం నుంచి తిరుమలకు వస్తున్న వారితో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అలిపిరి చెక్ పాయింట్లు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. చెక్ పాయింట్ నుంచి గరుడ సర్కిల్ వరకు వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. సర్వదర్శన టోకెన్ల కోసం శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ ల వద్ద భక్తులు బారులు తీరారు. అయితే కేవలం 8 వేల టోకెన్లు మాత్రమే అందుబాటులో ఉండడంతో. చాలామంది భక్తులు నిరాశతో వెనుక తిరిగారు 30 వేల మంది పైగా భక్తులు సర్వదర్శనం కోసం తిరుమలకు చేరుకున్నట్లు అంచనా. తిరుమలలో మాడవీధులు, అఖిలాండం, లడ్డు కేంద్రం, అన్న ప్రసాద భవనం, వసతి సముదాయాలు భక్తులతో నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీకి అనుగుణంగా టిటిడి ఏర్పాట్లు చేస్తుంది.

ముఖ్యమంత్రి పర్యటనలో

అప్రమత్తంగా ఉండండి

- ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి పాల్గొననున్న సంస్కృత విద్యాపీఠం, డిస్ట్రిక్ పోలీస్ ఆఫీస్ వద్ద ఏర్పాట్లతో ముఖ్యమంత్రి వెళ్లే మార్గాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో రోడ్లపై గుంతలు లేకుండా పూడ్చాలని, డివైడర్లకు రంగులు వేయాలని తెలిపారు. డివైడర్ల మధ్యలో మొక్కలు ఏర్పాటు చేయాలని, రోడ్లపైన మట్టి లేకుండా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచంచారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్యం మెరుగ్గా చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన లో కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా, బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. కమిషనర్ వెంట టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, డి.ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

సీపీఐ శతజయంతి వేడుకలను జయప్రదం చేయండి

- పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఖమ్మంలో జరుగుతున్న శత వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలంయంలో గురువారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఈ దేశంలో సామాన్య ప్రజలకు, శ్రామిక వర్గాలకు, విద్యార్థి యువకులకు ప్రయోజనం కలిగిందన్నారు. ప్రస్తుతం విద్య, వైద్యం వ్యాపార సరుకుగా మారిపోయింది అన్నారు. ఈ దేశంలో మతోన్మాదం రాజ్యమేలుతుందని ప్రజల సామాజిక ఐక్యత అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నదని మత దురహంకారాన్ని రాజ్యం ప్రోత్సహిస్తుందని దేశ రాజ్యాంగ మౌలిక స్వరూపమే ప్రమాదంలో పడిందన్నారు. ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతాలను జరుపుకుంటుందనీ జనవరి 18న ఖమ్మంలో జరిగేట టువంటి శత వసంతాల వేడుకలలో ప్రజలందరూ పాలుపంచుకొని ఈ వేడుకలు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పట్టణ నాయకులు అయ్యప్ప, గిరి, సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు రాజ్, కృష్ణయ్య, నాగరాజ్ సాంబశివ దయాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో హాత్ కర్గ మేళా

డిసెంబర్ 25 నుంచి జనవరి 7 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: చేనేత కార్మికులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, దేశంలోని ప్రముఖ చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపై వినియోగదారులకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత"హాత్ కర్గ మేళా"ను తిరుపతిలోని డీపీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ నెల 25 నుంచి వచ్చే ఏడాది జనవరి 7 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 70 చేనేత సంఘాలు, సంస్థలు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్కు చెందిన వేంకటగిరి సిల్క్, అంగర కాటన్, ఉప్పాడ కాటన్-పట్టు వస్త్రాలు, మంగళగిరి, చీరాల కాటన్, పట్టు చీరలు, ఎమ్మిగనూరు దుప్పట్లు, పొందూరు కాటన్ ఉత్పత్తులు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అలాగే మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, బీహార్, ఝూర?ండ్ రాష్ట్రాల నుంచి చందేరి సిల్క్, బనారస్ కాటన్, పోచంపల్లి టై%-%డై, వరంగల్ కార్పెట్లు, భాగల్పూర్ చీరలు, పెన్ కలంకారి, కొండపల్లి బొమ్మలు వంటి చేనేత, హస్తకళ ఉత్పత్తులు ప్రదర్శనలో ఉన్నాయి. ఈ మేళాలో ఉత్పత్తిదారులను నేరుగా వినియోగదారులతో అనుసంధానం చేయడం ద్వారా మధ్యవర్తులు లేకుండా ఉత్పత్తి ధరకే నాణ్యమైన చేనేత, హస్తకళ వస్తువులు లభించనున్నాయి. ఈ ప్రదర్శన ద్వారా సుమారు రూ.3 కోట్ల మేర అమ్మకాలు జరగనున్నట్లు అంచనా వేస్తున్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో భాస్కర నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయులు, అర్చక బృందం పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్కి

తిరుపతి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనస్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : ఆంధ్రప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్కి గురువారం ఉదయం తిరుపతి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్గా నియమితులైన అనం తరం తొలిసారి తిరుపతికి విచ్చేసిన ఆలపాటి సురేష్ గారిని పలువురు యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరేంద్ర, తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, కోటేశ్వరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు శీనుబాబు, సహాయ కార్యదర్శి తారక, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబాబు, జర్నలిస్టులు సురేష్, గోవిందస్వామి, రాజారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వర్ధిల్లాలి

- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రతి ఇంటా సుఖసంతోషాలు వర్ధిల్లాని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి అన్నారు. పట్ట ణం లోని కాసాగార్డెన్లో గల చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసు ప్రభువు దీవెనలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర పండుగ క్రిస్మస్ రోజున క్రైస్తవ సోదర సోదరీ మణులతోకలిసి పండుగలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరం రమేష్,మందల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట సమీపంలోని మల్లిగుంట జాతీయ రహదారి కూడలిలో గురువారం అటల్ బిహారి వాజ్పాయి విగ్రహం వద్ద కూటమి నేతలు వాజ్పాయ్ శత జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. విగ్రహం ఏర్పాటుచేసిన కూడలికి నూతనంగా ఏబీ వాజ్పాయ్ సర్కిల్ గా నామకరణం చేస్తూ బోర్డును ఆవిష్కరించారు. వాజ్పాయ్ విగ్రహానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జనసేన నేత పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భేగా బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజకీయాలను దేశానికి అందించి జాతీయ భావాలతో రాజకీయాలను మార్చినటువంటి దేశ సుపరిపాలన సంస్కర్త భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి సత జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమం అభివ ృద్ధికి బాటలు వేసి పరిపాలనలో సంస్కరణ తీసుకువచ్చి విపక్షాలు సైతం గౌరవించే స్థాయికి రాజకీయాలు నడిపారన్నారు. మాజీ ఎమ్మెల్యే, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ దేశంలో అభివ ృద్ధికి, ప్రగతికి బాటలు వేసిన భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహాన్ని మల్రిగుంట జాతీయ రహదారి కూడలిలో ఏర్పాటు చేయడం తిరుపతి జిల్లా వాసులకు ఎంతో సంతోషంగానూ గర్వంగానే ఉందన్నారు. ఈ సర్కిల్ ను గ్రీనరీగా చేసేందుకు క ృషి చేస్తా అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, మేళగారం సుబ్రమణ్యం రెడ్డి, వణికుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజో వతి, బిజెపి రేణిగుంట మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో శరవేగంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

- ఏర్పాట్లుపై సమీక్షించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. డిసెంబర్ 30వ తేదీన నిర్వహించే వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి గురువారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఆలయంలోని కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 3.30 గంటల నుంచే వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించేలా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం ముఖద్వారంతో పాటు వైకుంఠ ద్వారాన్ని సువాసనలు వెదజల్లే పరిమళ భరిత పుష్పాలు, పత్రాలతో భక్తులను ఆకట్టుకునేలా అలంకరణ చేయాలన్నారు. ప్రతి ఏటా తెచ్చినట్టుగానే దేశ, విదేశాల నుంచి పువ్వులు తీసుకురావాలని సూచించారు. తిరుపతి నగరంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులు అందరికీ వీలైనంత త్వరగా స్వామి దర్శనం కల్పించేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని పనిచేయాలన్నారు. ఆలయం ముందు సర్వదర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు ఆగకుండా ముందుకు కదులుతూ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీఐపీలు, వీవీఐపీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ల నుంచి లోనికి అనుమతించి సామాన్య భక్తులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. అలాగే గోవిం దమాల ధరించిన భక్తులకు ప్రత్యేక దర్శన సదుపాయం లేనప్పటికీ త్వరగా దర్శనం కలిగించేలా చూడాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా పొరబాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవా ల న్నారు. అనంతరం ఆలయం వద్ద శరవేగంగా సాగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. తుమ్మలగుంట గ్రామ శివార్లలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినందున వాహనాలను అక్కడే పార్క్ చేసి ఆలయం వద్దకు భక్తులు నడచి రావాలని, ఈ మేరకు గ్రామస్తులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆలయం ముందు నుంచి లోపల వరకు ఏర్పాటు చేసే క్యూలైన్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తుల మధ్యన తోపులాటలు, తొక్కిసలాటలకు తావు లేకుండా నెమ్మది కదిలేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైకుంఠ ద్వారంలో కూడా ఎక్కువ సమయం గడపకుండా భక్తులను త్వరగా పంపించేందుకు నిరంతరాయంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠ ద్వారంలో పువ్వులను భక్తులు తుంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయం బయట తీర్థ ప్రసాదాలు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు చేశారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు క్యూలైన్లతో పాటు దర్శనం పూర్తి చేసుకుని తిరిగి వెళ్లే భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. గర్భాలయంలో ఎక్కువ సమయం, అర్చన, హారతులు పెట్టి సామాన్య భక్తులకు దర్శనం ఆలస్యం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఈవో సుబ్బరామిరెడ్డికి సూచించారు. గతంలో జరిగిన ఏర్పాట్లకు ఏమాత్రం తగ్గకుండా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షలో ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఘనంగా వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో గురువారం మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ జన్మదిన కార్యక్రమం చంద్రగిరి బస్టాండు కూడలిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని హాజరై మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అనేక పథకాలను ప్రవేశపెట్టారని వాటిలో గ్రామీణ సడక్ యోజన, అంతోదయ, సర్వ శిక్ష అభియాన్, జీవనజ్యోతి ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టి గ్రామీణ స్థాయికి తీసుకువెళ్లాడని కొనియాడారు. అలాగే మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్య యాదవ్ మాట్లాడుతూ ఈరోజు వాజ్పాయ్ ప్రవేశపెట్టిన పథకాలను వారు ఇచ్చినటువంటి స్ఫూర్తితో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆయన బాటలో నడుస్తూ అనేక పథకాలను ప్రజల దగ్గర తీసుకెళ్తున్నారని చెప్పారు. భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల అధ్యక్షులు కాకి మాను మునిరాజు మాట్లాడుతూ వాజ్పాయ్ జన్మదిన శుభాకాంక్షలు జరుపుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంగీతం దొరస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు శశి కుమార్, ఇందు శేఖర్, ప్రసాద్, మోహనరాజులు, పుష్పలత భాయ్, పురుషోత్తం రెడ్డి, నాయకులు నరేష్ కుమార్, వాసు పాల్గొని అనంతరము బస్టాండ్ ఎందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

మేళం రవి యాదవ్‌కు పలువురి అభినందనలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మేళం రవి యాదవ్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర విప్ శాసనసభ్యులు డాక్టర్ వివిఎం థామస్ కు, జిల్లా పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డికి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావుకు, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకులు ఎం మురళీకృష్ణ రవి యాదవ్ ను సాలువు కప్పి సన్మానించారు. ఈయన వెంట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రుక్కు బాబు,, ప్రసాదు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

ఘనంగా వాజ్ పాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: భారతరత్న అవార్డు గ్రహీత మరియు భారతీయ జనతా పార్టీ మొదటి ప్రధానమంత్రివర్యులు అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినోత్సవాలను కార్వేటినగరం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈయన జన్మదినాన్ని పురస్కరించుకొని బాణాసంచి, పేల్చి అందరికీ మిఠాయిలు పంచారు. అరుదైన అత్యుత్తమయమైన నాయకులలో అటల్ బిహారీ వాజ్పాయ్ ప్రథమ స్థానంలో ఉంటారని ఆయన తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల నేడు ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగణ్యంగా ఉండగలిగింది.నాడు ఏర్పాటుచేసిన రాష్ట్రాలకు రహదారి నిర్మాణం, భారత అన్వాయిదాల ఏర్పాటు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లోనూ, అంత్యోదయ కార్యక్రమంలో భాగంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఏ ఒక్క లబ్ధిదారులు కూడా తన అవకాశాలను కోల్పోకుండా వారికి చేరాల్సిన సహాయం తప్పక చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. వారు నాటిన నాటి మొక్కలే నేడు మహావృక్షాలుగా తయారయ్యి నేటి తరానికి భావితరాలకు మంచి ఫలాలను అందించే విధంగా భారతీయ జనతా పార్టీ నేతలు మరియు ప్రత్యేకంగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ మరింత బలంగా భారత్ ను, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళుతున్నారు. అటల్ బిహారీ వాజ్పేయి స్ఫూర్తి ఒక పార్టీకో, ఒక దేశానికో సంబంధించింది కాదు. యావత్ ప్రపంచానికి వారు స్ఫూర్తిదారులు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు ప్రస్తుత సుబ్రమణ్య స్వామి దేవస్థానం చైర్మన్ రామిశెట్టి రాజశేఖర్, రామిశెట్టి శిరీష చిరంజీవి రెడ్డి రోశయ్య కుమార్ రమణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రవి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ఎస్సైగా బి. రవి ప్రకాష్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. 2012 బ్యాచ్ కి చెందిన రవి ప్రకాష్ రెడ్డి చిత్తూరు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేసి ప్రస్తుతం తిరుపతి విఆర్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా చంద్రగిరిలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యం, సూచనలతో రహదారి ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాలకు ప్రామాధకరమైన గంజాయి వాడకం, అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతానన్నారు. ప్రతి ఒక ద్విచక్ర వాహనం దారుడు హెల్మెట్ ధరించి వాహనాలను నడిపే తనతో పాటు తనను నమ్ముకున్న కుటుంబ సభ్యుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని హితువు పలికారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారి సమాచారాన్ని పోలీసులుకు అందించి శాంతిభద్రతలకు సహకరించాలని తెలిపారు..

రాజంపేట పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రెడ్డప్ప నాయుడు

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన పార్లమెంట్ కమిటీ లో భాగంగా... రాజంపేట పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పుంగనూరు నియోజకవర్గం వనమల దిన్నె గ్రామానికి చెందిన పాలడుగు రెడ్డప్ప నాయుడు ను నియమించడం జరిగింది అతను గత 30 సంవత్సరాలుగా పార్టీకి విధేయుడుగా ఉంటూ.. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా,, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా, క్లస్టర్ ఇన్చార్జిగా పార్టీకి విశేష సేవలు అందిస్తూ పార్టీకి కష్ట కాలంలోనూ పార్టీకి నిజాయితీగా సేవలందించినందుకు గాను.. పార్టీ గుర్తించి ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డప్ప నాయుడు మాట్లాడుతూ పార్టీ గుర్తించి ఈ పదవి కల్పించిన దానికి గాను చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ... ముందు ముంద పార్టీ కోసం, కష్టపడి పనిచేసి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ అవకాశం కల్పించిన ప్రియతమ నాయకుడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చల్లా బాబు రెడ్డి కి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు యువ నాయకులు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ అన్నకి, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

తిరుపతిలో టీన్ ఎకో సిస్టమ్ సెమినార్ విజయవంతం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో కిశోర విద్యార్థు లు, తల్లిదండ్రుల కోసం నిర్వహించిన టిన్ ఎకో సిస్టమ్ సెమినార్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కిశోరుల సమగ్ర అభివృద్ధికి దిశ, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో వివరించారు.టిన్ ఎకో సిస్టమ్ స్థాపకులు శ్రీవత్సవ మాట్లాడుతూ సరైన మార్గదర్శకత్వం, ప్రభావవంతమైన విధానాలు, ప్రాయోగిక పరిష్కారాలు అందిస్తే కిశోరులు భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని అన్నారు. కోచ్ శివ, డా.నాగేంద్ర, కోచ్ కార్తిక్, అనుపమ తోట తమ విలువైన సందేశాలతో విద్యార్థులను ప్రేరేపించారు.ఈ సెమినార్ ద్వారా కిశోరుల్లో విలువలు,బాధ్యతాయుత దృక్పథం,లక్ష్యసాధన పెంపొందించడమే లక్ష్యంగా తీసుకుని, దేశాన్ని సుస్థిర భవిష్యత్తు వైపు నడిపించే యువతను తీర్చిదిద్దాలనే సంకల్పాన్ని నిర్వాహకులు వెల్లడించారు.

లోక రక్షకుడు యేసు క్రీస్తు

గూడూరు లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: లోక రక్షకుడైన యేసు క్రీస్తు తన ప్రాణాలను శిలువ పై త్యాగం చేసిన ప్రేమ స్వరూపిణి, తనకు హాని చేసిన వారి సైతం క్షమించి దగ్గరకు తీసిన దైవ దూత అని గూడూరు లోని సార్వత్రిక క్రైస్తవ ప్రార్ధన మందిరం పాస్టర్ డానియేల్ వులా రవికుమార్ పేర్కొన్నారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చిలో పాస్టర్ ప్రశాంత్ కుమార్ క్రీస్మాస్ సందేశాన్ని అందించారు. అంబేద్కర్ నగర్ లోని హోసన్నా ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. చిన్నారులు అలరించిన క్రీస్తు గీతాలు అందరిని అలరించాయి. గూడూరు పట్టణంలోని చర్చిలు క్రైస్తావు ల తో కిట కిటలాడాయి.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసిందని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం చేమూరులో గురువారం సీసీరోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పల్లెల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. వైసీపీ హయాంలో పల్లెలను పూర్తిగా విస్మరించారన్నారు. కూటమి అధికారం లోకి రావడంతో పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే సిమెంటు రోడ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, ఎంపీడీవో సురేంద్రబాబు, ఏఈ ప్రీతి, సెక్రెటరీ పావని, యూనిట్ ఇన్చార్జి లెక్కలు మురళినాయుడు, కాసరం భాస్కర్ నాయుడు, న్యాయవాధి కమల్, బోనుపల్లి రామానాయుడు, చంద్రారెడ్డి, వాడపల్లి జయచంద్రనాయుడు, కనుపర్తి శంకర్ నాయుడు, వాసునాయుడు, క్లస్టర్ ఇంచార్జి కొన్నలి రమేష్, యువత అధ్యక్షులు వట్టికుండలు పవన్, గున్నయ్య, పంచాయతీ నాయకులు చంద్రారెడ్డి, సంజీవరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

శతాబ్ది ఉత్సవాలకు సిపిఐ జాతీయ నేత కె.నారాయణ రాక.

సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్

విశాలాంధ్ర-తిరుపతి సీటీ: తిరుపతి నగరంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన సిపిఐ పార్టీ అని అన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, సమరశీల పోరాటాలు, లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచిన చరిత్ర, వందేళ్ల ఘనమైన చరిత్రతో శతాబ్ది వార్షికోత్సవాలు సిపిఐ పార్టీ జరుపుకుంటుందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నినాదం ప్రకృతి సంపద అందరిదీ అని, సంపదను సృష్టించే శ్రమకు విలువ ఇవ్వాలని, మనిషిని మనిషి దోపిడీ చేయడానికి వ్యతిరేకిస్తూ, భారతదేశంలో అంటరానితనం, వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం పనిచేయడమే కమ్యూనిస్టులు లక్ష్యమని పేర్కొన్నారు. తిరుపతి నగరంలో వేలాదిమంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంచి 26 కాలనీలు ఏర్పాటు చేసిన చరిత్ర సిపిఐ పార్టీదేనని అన్నారు. తిరుపతి నగరంలో రౌడీ మూకలకు వ్యతిరేకంగా, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని ఇంత ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను రేపు ఉదయం 10 గంటలకు బైరాగి పట్టెడ రాయలసీమ కాలేజీ వద్ద నుండి గంధంనేని శివయ్య భవన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నేత కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి హాజరవుతున్నారు. కావున శతాబ్ది ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

పలుచోట్ల కేక్ కటింగ్‌లు అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: క్రైస్తవ భక్తులు భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. మండలంలో గురువారం నీర్పాకోట, ఎవాంజికల్ చర్చ్ ఆఫ్ ఇండియా మందిరంలో కాంపాల్యం, సి.ఎస్.ఐ వెస్లీ మందిరం, కాటూరు, సి.ఎస్.ఐ అరిగిల కండ్రిగ, సి.ఎస్.ఐ, మందిరం, బి ఎన్ కండ్రిగ ఈ.బీ.సీ జయశిలువ మందిరం, వాడవాడలో ఉన్న క్రైస్తవ మందిరాలలో, క్రిస్మస్ చెట్టు అలంకరించి లైట్లు తో గృహాలను మందిరాలను దేదీప్యమానంగా అలంకరించారు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారంతా సొంత గ్రామాలకు తరలి రావడంతో పండుగ కళ కనిపించింది. చర్చిలలో ప్రత్యేకంగా ప్రార్థనలు గొర్రె పిల్ల పాకల ప్రదర్శనలు,ఏసుక్రీస్తు బోధనలు ఆరాధనలతో మార్మోగాయి హితబోధ చేసిన ఆయా చర్చిల పాస్టర్లు ఈ.సి.ఐ మందిరంలోని దైవ సేవకులు జాన్ వెస్లీ దేవుని యొక్క సందేశాన్ని అందిస్తూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను కలిగి ఉండాలన్నారు.బైబిల్ ప్రకారం, యేసు బెత్లెహేములో మరియమ్మ జన్మించారు. ఆయన పాపాలనుండి మానవాళిని రక్షించడానికి వచ్చారని విశ్వసిస్తారు. ప్రేమ, శాంతి, కరుణ, క్షమాపణ సందేశాన్ని ప్రపంచానికి అందించడం క్రిస్మస్ ముఖ్య ఉద్దేశమన్నారు. క్రిస్మస్ పండుగ అంటే ఇంటి పైన స్టార్, గృహంలో బార్, అనంతరం వార్, లాంటిది కాదు క్రిస్మస్, బీదలను కనికరించడం, అనాధలను ఆదుకోవడమే క్రిస్మస్ గొప్పతనం అన్నారు. సి.ఎస్.ఐ మిషనరీ ఆశీర్వాదం మాట్లాడుతూ లూకా 2:11 దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు (క్రీస్తు అను శబ్దమునకు అభిషిక్తుడని అర్థము), విశ్వాసులకు వివరించారు. క్రైస్తవ భక్తులు నూతన వస్త్రాలతో క్రైస్తవ మందిరాలకు భక్తిశ్రద్ధలతో వెళ్లారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా ఈ వేడుకలను చేసుకున్నారు. కొంతమంది దాతలు పేదలకు నూతన వస్త్రాలు వితరణగా అందించారు. బిఎన్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కెఎం రాజా, చిత్తూరు ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరు రాకేష్, అరిగిల కండ్రిగ గ్రామంలోని ఎస్టీ కాలనీలో చీరలు దుప్పట్లు అందించారు. మరి కొంతమంది అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రిస్మస్ వేడుకలలో ఆయా మందిరాల సంఘ పెద్దలు కమిటీలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు.

టిడిపిలోనే కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ టిడిపి కార్యదర్శిగా చెరుకుల పరంధామ్ యాదవ్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురానికి చెందిన చెరుకుల పరంధామ్ యాదవ్ నిమతులయ్యారు. చెరుకుల పరంధామ్ యాదవ్ తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం గ్రామ పంచాయతీకి గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ విజయానికి, అభివృద్ధికి అహర్నిసుల కృషి చేశారు.కష్టపడి పనిచేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని) గుర్తించి టిడిపి పార్టీ పదవులు కట్టపెట్టారని ఆయన తెలిపారు. గురువారం ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్‌ను టిడిపి కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల విజయానికి కృషి చేస్తా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధిని ఇంటింట ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్యదర్శి చెరుకుల పరంధామ్ యాదవ్ తెలిపారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి కార్యదర్శిగా నియమితులైన చెరుకుల పరంధామ్ యాదవ్ కు స్థానిక టిడిపి నాయకులు శ్యామ్ బాబు, రఘురామిరెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డి, ఢిల్లీ బాబు, మాధవ్, చంద్ర, ప్రసాద్ అభినందనలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం పునరంకితమవుతా

జన్మదిన వేడుకల్లో కూరపాటి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళల పునరంకితం అవుతానని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్ సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య జరిగిన జన్మదిన వేడుకల్లో కూరపాటి శంకర్ రెడ్డి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టాన న్నారు. అయితే పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనమందరం టిడిపి పార్టీ కుటుంబ సభ్యులమని ఎప్పటికప్పుడు పార్టీ హైకమాండ్ ఆదేశాలను శిరసావయిస్తూ ముందుకెళ్లాలన్నారు. నియోజవర్గ కేంద్రమైన సత్యవేడుకు తనను ఆహ్వానించి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపించిన స్థానిక టిడిపి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఆదరాభిమానాలు చూపుతున్న ప్రజలకు, టిడిపి శ్రేణులు అందరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు. అంతకుమునుపు గంగమ్మ అమ్మవారికి 1001 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం చేరుకొని పార్టీ శ్రేణుల మధ్య భారీ కేక ను కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలిసి అన్నదానం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు రొట్టెలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పరమశివం, శివకుమార్ నాయుడు,మురళి(చికెన్ చిన్న), సురుటుపల్లి ట్రస్ట్ బోర్డు సభ్యులు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాసులు నాయుడు, సర్పంచులు రవి రెడ్డి, రూబెన్, గోవిందస్వామి, జడేరి బాబు యాదవ్,శివయ్య శెట్టి,శివానందం, పేరడం వెంకటేశులు, హేమభూషణం, రాధాకృష్ణ, షణ్ముగం విఆర్ కండ్రిగ మోహన్, ఏఎం పురం ఢిల్లీబాబు యాదవ్, మాజీ సర్పంచ్ గోవిందస్వామి,సంతోష్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, ఆది, పామాంజి వాసు, దయ, దిలీప్, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ, కేవిబి పురం మునస్వామియాదవ్, యుగంధర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, ఎండి కుమార్ పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపి నేత నాగరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా సమాచార హక్కుల చట్టం కార్యదర్శి ఎస్.నాగరాజు జన్మదిన వేడుకలు గురువారం సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగృహం నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు చాక్లెట్లు పంచిపెట్టారు.ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో పాటు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణవరం మాజీ ఎంపీపీ పి గోవిందస్వామి, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఊరప్ప, మాజీ సర్పంచులు కేఎస్ రవి,కే సుధా బాబు నాయకులు గోవిందశెట్టి నాగరాజు, గోవిందరాజులు, పిజి ముఖేష్, అడ్వకేట్ పాండియన్, రమేష్ సాయికుమార్, దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: వారాంతపు సెలవుల నేపథ్యంలో అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్లలోకి రావడం జరిగింది. మొదట టోకెన్స్ జారీ పూర్తి కావడంతో భక్తులు ఒక్కసారిగా దివ్య దర్శన టోకెన్లకు ఎగబడ్డారు. ఈ క్రమంలో విధుల్లో ఉన్న పోలీస్, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై క్యూ లైన్ లలో పరిస్థితిని అదుపు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.

చిట్టమూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-చిట్టమూరు: మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వేడుకలు నిర్వహించి చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పార్టీలకతీతంగా ఆయా గ్రామాల్లో కేక్ కట్ చేసి,పంచిపెట్టిన స్థానిక నాయకులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మండలంలోని ఈశ్వరవాకలో చిట్టమూరు పిఎసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, మన్నెమాలలో వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లశిరి మంజులమ్మ, చిట్టమూరులో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి పఠాన్ బషీర్ ఖాన్, కొగిలిలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ రషీద్, పెళ్లకూరులో మండల యూనిట్ ఇంచార్జ్ మనోజ్ రెడ్డి,గుణపాడులో కేతిరెడ్డి మోహన్ రెడ్డి,ఎల్లసిరిలోని 5 చర్చిల్లో బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామయ్య ఆచారిల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి,పంచిపెట్టారు.పాస్టర్ లకు, సంఘ సభ్యులులకు దుస్తులు,స్వీట్లు పంపిణీ చేశారు.ఆయా గ్రామాలలో చర్చిలను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు అలరించాయి.అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.యేసుక్రీస్తు బోధనలు, ఆరాధనలతో చర్చిలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల రైతు కార్యదర్శి దువ్వూరు సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పల్లం వెంకటరమణయ్య, ఎస్సీ నాయకులు పామల సురేష్, వెంకటేష్, బాబు, మణి, ఆయా చర్చిల పాస్టర్లు, క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రవి యాదవ్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు కార్వేటినగరం ధర్మరాజుల స్వామి ఆలయ కమిటీ కార్యదర్శి గౌతమరాజు, ఉపాధ్యక్షులు కట్ల రవి రెడ్డి, కార్యదర్శి రాయల్ చెరువు సాయి రాయల్, కోశాధికారి కనకా రెడ్డి లక్ష్మీపతిలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పోరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరేడ్ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పిఎ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య MHFLCONCHT000005017098 1. ఎం. పాలక్షుడు 2. పాకాల లావణ్య	09-డిసెంబరు-2025	17-డిసెంబరు-2025	11 డిసెంబరు-2025 నాటికి రూ.9,94,027.78/- (తొమ్మిది లక్షల తొంభైనాలుగువేల ఇరవై ఏడు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం ఎస్ఆర్‌ఓ, బంగారు పాళ్యం మండలం, సంక్రాంతిపల్లి గ్రామ పంచాయతీ, బేరిపల్లి గ్రామ ఖాతాలు మజారా, సర్వే నం.290/1 వద్ద మొత్తం 814 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మిత ప్రదేశంతో ఆర్‌సిసి పైకప్పుతో కూడిన నివాసిత భవనంతో 90.93 చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: జయచంద్ర భూమి, పడమర: కన్నా మందాడి భూమి, ఉత్తరం: వీధి, దక్షిణం: ఏకాంబరం స్థలం.			
2	రుణ ఖాతా సంఖ్య MHFLPROTRP000005011903 1. ఎ.రోహిత్ 2. ఎ.గాయత్రి	09-డిసెంబరు-2025	16-డిసెంబరు-2025	11 డిసెంబరు-2025 నాటికి రూ.5,25,394.13/- (ఐదు లక్షల ఇరవైఐదు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయల పదమూడు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ ఎస్ఆర్‌ఓ, ఐరాల మండలం, యెర్రేపల్లి గ్రామ పంచాయతీ, మామిడిగుంటపల్లి గ్రామం, ఫుల్లూరు గ్రామ ఖాతాలు సర్వే నం.11, డోర్ నం.8-32 వద్ద 676 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో ఆర్‌సిసి పైకప్పుతో కూడిన నివాసిత భవనంతో 75.1 చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: కె హరి ఇల్లు, పడమర: ఎ రమేష్ ఇల్లు, ఉత్తరం: ఎ. శ్రీరాములు ఇల్లు మరియు వీధి, దక్షిణం: జయచంద్ర ఇల్లు.			
3	రుణ ఖాతా సంఖ్య MHFLCONTRP000005011609 1.ఎ. శకుంతల, 2. ఎ. రాజు	09-డిసెంబరు-2025	16-డిసెంబరు-2025	11-డిసెంబరు-2025 నాటికి రూ.8,46,577.37/- (ఎనిమిది లక్షల నలభై ఆరువేల ఐదువందల డెబ్బై ఏడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పాకాల ఎస్ఆర్‌ఓ, పూతలపట్టు మండలం, పూతలపట్టు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నం:5, సర్వే నం. 646/బి వద్ద మొత్తం 1388 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుల కలిగిన ఆర్‌సిసి పైకప్పుతో కూడిన నిర్మాణంలో ఉన్న నివాసిత భవనంతో 77.11 చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: షణ్ముగం ఇల్లు, ఉత్తరం: శకుంతల ఖాళీ స్థలం, దక్షిణం: పి కాంతానుమ ఇల్లు.			
4	రుణ ఖాతా సంఖ్య MHFLCONTRP000005011609 1.ఎం.సురేష్ 2. ఎం.సంగీత	09-డిసెంబరు-2025	16-డిసెంబరు-2025	11-డిసెంబరు-2025 నాటికి రూ.6,31,471.17/- (ఆరు లక్షల ముప్పైఒక్క వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ ఎస్ఆర్‌ఓ, పాలసముద్రం మండలం, టివిఎన్ఆర్ పురం, నరసింహాపురం గ్రామం, సర్వే నం.159-11, డోర్ నం.1ఎ-16 వద్ద 720 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశం, మొత్తం 1210 చదరపు అడుగుల ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న ఆర్‌సిసి పైకప్పుతో కూడిన నివాసిత భవనంతో 134.44 చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: కె గోవిందస్వామి మరియు కె రంజిత్ కుమార్ ద్వారా ఎం కోదండన్‌కు విక్రయించిన భూమి, పడమర: గోవిందస్వామి మరియు కె రంజిత్ కుమార్ ద్వారా ఎం. రవికి అమ్మిన స్థలం, ఉత్తరం: అలుమలై ఇల్లు, దక్షిణం: రోడ్డు.			
5	రుణ ఖాతా సంఖ్య MHFLPROTRP000005010764 1.ఎస్. విక్రమ్ 2.ఎస్. మంగమ్మ	09-డిసెంబరు-2025	16-డిసెంబరు-2025	11-డిసెంబరు-2025 నాటికి రూ.5,25,300.89/- (ఐదు లక్షల నలభై ఇరవైఐదువేల మూడువందల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పాకాల ఎస్ఆర్‌ఓ, ఐరాల మండలం, పొలకాల పోస్ట్, అగ్రహారంపల్లి, వార్డ్ నం.12, సర్వే నం. 1283, డి.నం. 26-48 వద్ద మొత్తం 1269 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో ఆర్‌సిసి పైకప్పుతో కూడిన నివాసిత భవనంతో 141చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: రోడ్డు & ఎస్. దొరస్వామి ఇల్లు, పడమర: ఎస్.శ్రీనివాసులు ఇల్లు, ఉత్తరం: రామమమూర్తి నాయుడు గార్డెన్, దక్షిణం: ఎస్.వెంకటస్వామి ఇల్లు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: చిత్తూరు, తేదీ: 26 డిసెంబరు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

తిరుచానూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తిరుచానూరు పంచాయతీలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ క్రైస్తవ సెల్ విభాగం అధ్యక్షులు సల్మాన్ రాజు స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు, కూటమి ప్రభుత్వం నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే పులివర్తి నాని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేదలకు వస్త్రాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు ఏ.మధు, డిస్కో శివ, కలీం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి షెకీనా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: లోక రక్షకుడైన యేసు క్రీస్తు పర్వదినాన్ని పురసంచుకొని తిరుపతి డిసెంబర్ 25న గురువారం స్థానిక కె.బి. లే ఔట్ లోని షెకీనా చర్చి నందు ఉదయం 7 గంటల నుండి రెండు ఆరాధనలుగా జరిగాయి. పాస్టర్.జోయల్ జెబస్టిన్ క్రిస్మస్ ఆరాధన క్రమమును నడిపించారు. సీనియర్ పాస్టర్. అరుల్ అరసు క్రిస్మస్ ప్రత్యేక సందేశ మిచ్చారు. యేసు క్రీస్తు జన్మ అపురూపమైనదని ఆయన జన్మించినప్పుడు పశువుల పాకలో పరుండబెట్టారు. ఆయన దీనుడుగా అవతరించడం ఒక చిన్న ఊరు బెత్లహేములో జన్మించడం, ఒక ఒడ్రంగి వారి ఇంటిలో పెరగడం, ఈలోకంలో నివాసస్థలమంటూ లేకుండా సామాన్యమైన వ్యక్తిగా జీవించి లోకానికి మాదిరికరమైన జీవితం జీవించి, ప్రతి దేశములో లోకమంతట ఆయన సత్యమార్గములో నడిచే స్థితికి రావడం, మానవులందరికీ పాపుల రక్షకుడుడా రావడంతో అందరికీ సంతోషకరమైన సువర్త మానముగా మారింది. వందలాది మంది భక్తులు క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలు, యువకులు ప్రత్యేక క్రిస్మస్ కార్యక్రమ నిర్వహించబడింది. క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకనినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిత్తూరులో ఘనంగా వాజపేయ్ శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మాజీ ప్రధాని దివంగత నేత అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా చిత్తూరు గంగినేని చెరువు దగ్గర అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ట భూమి పూజా కార్యక్రమం జిల్లా అధ్యక్షులు యస్.జగదీశ్వర నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు గుత్తా నారాయణ స్వామి నాయుడు, రాజేంద్ర నాయుడు, గంగాధర్ నెల్లూరు ఇన్చార్జి రాజేంద్రన్, యస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మణిశర్మ, మండల అధ్యక్షులు షణ్ముగం, లితిష్ కుమార్, సురేష్ బాబు, నాయకులు రామభద్ర, బ్రహ్మానందం రెడ్డి, శ్రీనివాసులు, గోకుల్, వేల్ రామ్, మధు, విజయ్ కుమార్, ప్రసన్నకుమార్, పూర్ణచంద్ర, ఢిల్లీ బాబు, ఈశాగణేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక రెండవ పట్టణంలోని శ్రీ రామ్ నగర్ పార్కు నందు హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఆర్.ఎస్.ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిరామిక్ కాలేజ్ వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి నగర సంకీర్తన జరిగింది. అనంతరం హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రణవాత్మానంద స్వామి మాట్లాడుతూ హిందువులందరూ అసంఘటితంగా ఉన్నారని ఇంకా జాగ్రత్త అవ్వాలని కొనియాడారు. చత్రపతి శివాజీ వివేకానంద ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వారసులమని ఆ తెగింపును మళ్ళీ బయట తియ్యాలని మన దేవాలయాలను మన ధర్మాన్ని రక్షించుకోవాలని కోరారు. ఆర్ఎస్ఎస్ ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక విజయాలు సాధించిందని, దేశ రూపు రేఖలనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా హైందవ ధర్మాన్ని చాటి చెప్తుంది అన్నారు. ఇంతటి గొప్ప ధర్మానికి వారసులమైనటువంటి మనము తలెత్తుకొని తిరిగి హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తి చేయాలి అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత గ్రామీణ వికాస్ ప్రముఖ్ తిరుపతయ్య ఆర్ఎస్ఎస్, వి.హెచ్.పి, బిజెపి ఏబీవీపీ కార్యకర్తలు మహిళా మూర్తులు, విద్యార్థులు ప్రసన్నాంజనేయ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీ డైరెక్టరు మెహర్ రమేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం సినీ డైరెక్టరు మెహర్ రమేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా కొట్టే సాయిప్రసాద్ ఈయనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పగడాల మురళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా నగరంలో చర్చి లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా నగరంలో సందడి వాతావరణం నెలకొంది. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నగర మేయర్ అముద చూడా చైర్ పర్సన్ కటారి హేమలత తదితర ప్రజా ప్రతినిధులు పలు చర్చిలలో జరిగిన ప్రార్థనలో పాల్గొని క్రిస్మస్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని బీసీ కాలనీలో వెలసి ఉన్న బేతేల్ షారోన్ చర్చిలో ఫాస్టర్ ఆశీర్వాధం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు చిన్న. పద్ద తేడా లేకుండా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా భారీ కేక్ కట్చేసి పంచిపెట్టారు. అలాగే మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.ఐ తేజశ్విని మాట్లాడుతూ మానవులమకోసమే ప్రభువు తన రక్తాన్ని సిదించారని చెప్పారు. ప్రభుత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని అప్పుడే శాంతి మార్గం దొరుకుతుందన్నారు. అనంతరం చర్చిలో ఏర్పాటు చేసి సాంస్కృతికి కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 2 వందల మంది పేదలకు చీరలను ఎస్.ఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మధ్యాన్నం అన్నదానం నిర్వహించారు. పాస్టర్ బాబు. పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చీరలు పంపిణీ

విశాలాంధ్ర-కోట: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సూచనల మేరకు టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ దాతృత్వంతో శ్యామసుందరపురం గ్రామంలో 250 మంది క్రైస్తవ సోదరీమణులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ మానవాళికి తన ప్రేమ, కరుణ మార్గంతో వెలుగులు నింపిన ప్రేమమూర్తి క్రీస్తు అన్నారు. ఆయన జీవితం మానవాళికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారా సురేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుమల శెట్టి కోటేశ్వరరావు,నాయకులు మీజూరు. మల్లికార్జున, సుహాసిని, తల్లం శ్రీనివాసులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-దక్కిలి: శాంతి దూత ఏసుక్రీస్తు జన్మదిన. దేశవ్యాప్తంగా పండుగ ను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుం టున్న సందర్భంగా భాగంగా మండలంలో ని చాపల పల్లి గ్రామంలో వున్నా లూథర్ చర్చిలో దక్కలి ఎంపీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ క్షమాపణ సహనం సేవ వంటి సమా జానికి మరింత అవసరం. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

సురుటుపల్లి ఆలయంలో క్యాలెండరును ఆవిష్కరించిన శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దేవస్థాన నూతన క్యాలెండర్ను నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం ఆలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో కార్య నిర్వాణాధికారి లత పర్యవేక్షణలో 2026 దేవాలయ నూతన క్యాలెండరును కూరపాటి శంకర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు మాట్లాడుతూ దాతల సహాయంతో నూతన క్యాలెండర్ ముద్రించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి ఏడాది క్యాలెండర్ను ముద్రించి పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముఖ్యంగా ఆలయంలో కొనసాగుతున్న ప్రదోష పూజలు,రుద్ర హెూమాలు, ఉత్సవాలకు సంబంధించినవి దేవాలయ క్యాలెండర్ ద్వారా సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. అంతకుమునుపు జన్మదినం సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మరగదాంబిక వాల్మీకేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పల్లి కొండేశ్వర స్వామివారిని, దక్షిణామూర్తి స్వామిని కూడా దర్శించుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ వేద మంత్రోచ్చారణ మధ్య ఆశీర్వదించారు. అనంతరం ఆలయ చైర్మన్ పద్మనాభరాజు కూరపాటి శంకర్ రెడ్డికి తీర్థప్రసాదలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండల సభ్యులు హంస, రుద్రయ్య, క్రిష్ణయ్య, శ్రీనివాసులు, జయంతి మునికుమార్, దేవి ధనశేఖర్, కవితచంద్రశేఖర్, నెల్సన్ మండేల, హేమంత్ కుమార్, నాగభూషణమ్మ మస్తాన్, ఆలయ అర్చకులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు లెక్కలపై పట్టు సాధించాలి: ఎమ్మెల్యే గురజాల

విశాలాంధ్ర-చిత్తూరు: విద్యార్థులు చిన్నవయసు నుంచే లెక్కలపై పట్టు సాధించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. కొంగారెడ్డిపల్లి లోని కళ్యాణ మండపంలో జరిగిన సిప్ అబాకస్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబాకస్ ద్వారా మ్యాథమెటిక్స్ లో మెళకువలు నేర్చుకోవచ్చని చెప్పారు. లెక్కల్లో మంచి పట్టు సాధిస్తే జీవితంలో మంచి కొలువులు సాధించవచ్చునని చెప్పారు. లెక్కల కష్టం కాదని అందులో ఉన్న మెలకువలను తెలుసుకుంటే ఇతర సబ్జెక్టుల కన్నా లెక్కలు చాలా సులభం అన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, సిప్ అబాకస్ సంస్థ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ రైతు బతుకు 'నాగేటి తడి'

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో ఉదయం 10.30 గంటలకు యస్వీయూ విశ్రాంత ఆచార్యుడు నాగోలు కృష్ణారెడ్డి రాసిన దీర్ఘకవితా సంపుటి "నాగేటి తడి" దీర్ఘకవిత పుస్తకాన్ని యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. ఉపన్యాసకులుగా ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, భూమన్ పాల్గొన్నారు. పుస్తక సమీక్షను తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ చేశారు.ఈ కార్యక్రమాన్ని యస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ, సాహిత్యంతో సంబంధం లేకపోయినా ఒక్కసారి ఈ కవిత్వం చదివితే రైతు రూపం, కష్టాలు పూర్తిగా తెలుస్తాయని, తాను పుట్టి పెరిగిన ఉత్తరాంధ్ర రైతుల జీవితం లాగానే రాయలసీమ రైతుల దయనీయంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు వర్షం కోసం, గిట్టుబాటు ధర కోసం పడుతున్న బాధలను రచయిత చక్కగా వివరించారు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ తాను కూడా రైతు బిడ్డగా జీవించానని, ఇప్పటికీ చిత్తూరు దగ్గర తమ ఊరికి వెళితే కొంత సమయమైనా పొలంలో వుంటానని అన్నారు. సూర్యుడి కంటే ముందు లేసే రైతు జీవితం తాను గ్రామంలో చూసిన విధంగా కృష్ణారెడ్డి కవిత్వం ఉందని అన్నారు.ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ రైతు గురించి చెప్పాలంటే రైతు జీవితం అనుభవించి ఉండాలని, పుస్తక కర్త తన తండ్రి రైతుగా పడిన బాధలను అక్షరబద్ధం చేసినా, అది అందరికీ చెందిందని అన్నారు. రాయలసీమ హక్కుల కోసం పోరాడిన భూమన్ మాట్లాడుతూ కృష్ణదేవరాయల కాలం నాటి కాలువలు చెరువులు ఇప్పటికీ వున్నాయని, అలాంటి సాగునీటి వ్యవస్థ రూపుదిద్దుకుంటే రాయలసీమ రైతు బాగుపడుతాడని అన్నారు. ఈ గ్రంథాన్ని సమీక్షిస్తూ ఆచార్య మేడిపల్లి రవికుమార్ ఉద్వేగ పూరితంగా ప్రసంగించారు. రైతు జీవితంతో తనకు అనుబంధం లేకపోయినా, "నాగేటి తడి" చదివితే మామూలు మనిషి కాలేమని అన్నారు. కవిగా తొలి ప్రయత్నం చాలా లోతైనదని, ఆరు గాలం కష్టపడి పనిచేస్తే, ఆ పంట ప్రకృతి వైపరీత్యాల పాలు, మధ్యవర్తుల దోపిడీకి పోవడాన్ని కృష్ణారెడ్డి బాగా చెప్పారని అన్నారు. ఆ సభలో ఆహ్వానం డా. రాజశేఖర్, వందన సమర్పణ సంతోష్ కుమార్ చేశారు. రచయితలు రాసాని, కొత్త్వాలు అమరేంద్ర, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వర రావు, మన్నవ గంగాధర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్లు సత్యవేలు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆచార్య గోవిందరాజు, నూనె అంకమ నాయుడు పలువురు సాహితీ ప్రముఖులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

తడలో ఘనంగా వాజపాయి శత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తడ: భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపాయి 100వ జయంతి (శత జయంతి) వేడుకలను తడ మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తడ కండ్రిగ బస్టాండ్ ఆవరణం వద్ద వాజపాయి చిత్రపటానికి తడమండల బీజేపీ మండల అధ్యక్షులు చిల్లకూరు తేజా రెడ్డి మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తేజారెడ్డి మాట్లాడుతూ సుపరిపాలనకు నిదర్శనం వాజపాయి అని దేశాభివృద్ధిలో వాజపాయి చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి వంటి పథకాలతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతంగా నిలిపారని గుర్తుచేశారు. ఆయన పుట్టినరోజును 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. శత జయంతి వేడుకల్లో భాగంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యాదర్శి రమేష్, ఉపాధ్యక్షులు దయాలన్, చెంగారెడ్డి, మనోజ్, వెంకటయ్య నాయకులు, భారతీయ జనతా పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గోనారు .

టిడిపి సారధికి కురుగొండ్ల అభినందనలు

విశాలాంధ్ర-వెంకటగిరి: నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగిన కార్యక్రమంలో, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బీద రవిచంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన బీద రవిచంద్ర జిల్లా అధ్యక్ష బాధ్యతలు దక్కడం సంతోషకరమన్నారు. ఆయన నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కేక్ కటింగ్, దుస్తుల పంపిణీ చేసిన ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలో క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని చర్చిలు కిటకిటలాడాయి. పలమనేరు పట్టణంలోని సిఎస్ఐ (ఓల్డ్) చర్చ్ నందు, కొత్త సిఎస్ఐ చర్చ్ మరియు శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో శాసన సభ్యులు అమరనాథ రెడ్డి స్థానిక టీడీపీ నేతలతో కలసి పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎలిజర్, మున్సిపల్ కౌన్సిలర్ సునీతా నాగరాజు స్వగృహాలలో జరిగిన వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులతో కలిసి కేకులను కట్ చేసి అందరికీ పంచిపెట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా క్రిస్టియన్ అసెంబ్లీ చర్చ్ నందు పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ పండుగను పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ చల్లని కృప మరియు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కుట్టి, గిరి బాబు, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, కృష్ణమూర్తి గౌడు, రూపేష్, మదన్, శ్రీధర్, సుధాకర్, రమేష్, సురేష్, చిన్నీ, సుబ్బు, శీనా జనసేన నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏసు ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలి: తలపా దామోదర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏసుప్రభువుదీవెనలు అందరిపై ఉండాలని కాంగ్రెస్ పారీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్రెడ్డి అన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని శ్రీకాళహస్తి మండలం విశాలాక్షి నగర్లోని హెబ్రోన్ చర్చిలో జరిగిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. ఆ మహనీయుడుచూపిన ప్రేమ అనురాగాలు అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు సురేంద్రరెడ్డి, నాయకులు ఆంటోని, నవీన్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్వేటి నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన సిఐ, ఎస్ఐ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో రోజురోజుకు ట్రాఫిక్ ఎక్కువ కావడంతో సిఐ హనుమంతప్ప, ఎస్సై తేజస్విని ఆధ్వర్యంలో రోడ్డుకి ఇరువైపులా వాహనాలు పెట్టడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా కావడంతో వాటిని నియంత్రించడానికి ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. బుధవారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు సర్వే నిర్వహించి రోడ్డుపైన ఆక్రమించినారు స్వచ్ఛందంగా ఆక్రమణను తొలగించుకోవాలన్నారు. లేనిపక్షంలో యంత్రాల ద్వారా తొలగించడం జరుగుతుంది అన్నారు.

రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రెటరీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నిన్నటి రోజున మదనపల్లికి చెందిన మైనార్టీ నేత పఠాన్ ఖాదర్ ఖాన్ ను రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీగా నియమించడంతో పుంగనూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేతలు సయ్యద్ సుహేల్ భాష సద్దాం హుస్సేన్ మైనార్టీలతో కలిసి ఆయనను శాలువా కప్పి గురువారం రోజున ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయనకు అభినందనలు తెలుపుతూ పార్టీ ఇచ్చిన పదవికి న్యాయం చేయాలని పార్టీ బలోపేతం చేస్తూ 2029 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేసే విధంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో పని చేయాలని ఆయనకు సూచించడం జరిగింది.

గూడూరును జిల్లా చేసే వరకు పోరాటం ఆగదు: కంకణాల పెంచల్ నాయుడు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరును జిల్లా చేయాలని గాంధీ బొమ్మ సెంటర్ లో శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలియజేస్తున్న గూడూరు ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూడూరును జిల్లాగా చేస్తారని మా గూడూరు లో ఉన్న ప్రజలందరికీ నమ్మకం కలిగింది. అదేవిధంగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి పాదాల దగ్గర ధర్మతీర్పు ఇవ్వవలసినదిగా అప్లికేషన్ పెట్టాము. ధర్మ తీర్పు నిర్ణయం నీదే. భారత్ వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల్ నాయుడు, ఉప్పు రాము, కన్నా రాజేష్, పంటా శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరావు, అబ్బు ప్రశాంత్, సానా వంశీ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మార్షల్ ఆర్ట్స్‌కు సెలక్ట్ అయిన వారికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని గోకుల్ వీధిలో ఉన్న ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు జనవరి 5న హైదరాబాద్ లో జరగబోయే 26వ జాతీయ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ మ్యాచ్కు చిత్తూరు జిల్లా నుండి 12 మంది ఎంపిక కావడం జరిగింది ఇందులో చిత్తూరు నుండి స్రవంతి నూరేజ్ యతేంద్ర ముస్తకి అభిలాష్ కుమార్ ఆది తోఫిక్ మరియు పుంగనూరు నుండి నలుగురు ఆసిఫ్ ఫారుక్ సాద్ హాఫీన్ సెలెక్ట్ అయిన వారందరికీ చిత్తూరు డిస్టిక్ చైర్మన్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ జాతీయ నేషనల్ మ్యాచులు మీరందరూ బాగా ఆడుతూ కప్పులు సాధించాలని కోరుతూ వారందరినీ ఆశీర్వదించడం జరిగింది జాతీయ మ్యాచ్లు ఆడే మీ అందరికీ మా నుండి ప్రతి సహకారము ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిత్తూరు డిస్టిక్ నెంబర్ అయుబ్ అకాడమీ చైర్మన్ మన్సూర్ చిత్తూరు మాస్టర్ ఉమర్ కోలార్ డిస్ట్రిక్ట్ మాస్టర్ వహీద్ పాల్గొన్నారు.

ఘనంగా శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం ఎదుట గురువారం సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలుగు దేశం పార్టీ నాయకులు అత్యంత వైభవంగా కలిసికట్టుగా నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ జ్యోతి సుధాకర నాయుడు, సింగల్ విండో చైర్మన్ వేంపల్లి భాస్కర్ యాదవ్, సముద్రాల రవి నాయుడు, తుమ్మల కన్నయ్య నాయుడు, ఏడాం వెంకటాచలం, గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు, శంకర్ రెడ్డి అభిమానులు, భారీ కేక్ కట్ చేసి పలువురికి అందించారు. ఈ సమావేశంలో వక్తలు ప్రసంగించారు.

యువత క్రీడల పట్ల మరింత ఆకర్షితులు కావాలి: గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంకల్ప్ స్పోర్ట్ అకాడమీని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగలపూడి గిరిధర్ రెడ్డి హాజరై అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన యువత భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆటలను కొనసాగించి టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతలో క్రీడల పట్ల మంచి ఆసక్తి ఉందని, ఆ ఆసక్తిని మరింత పెంపొందించేందుకు సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ లాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అకాడమీలు యువతను క్రీడల వైపు మళ్లించి శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాళహస్తి యువతలో క్రీడల పట్ల మరింత ఉత్సాహం పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గంగలపూడి అజయ్ కుమార్ రెడ్డి, పుల్లూరు చంద్రారెడ్డి, చంద్రశేఖర్ మరియు క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజపేయ్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పాతబస్తాండు కూడలి వద్ద గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గరికపాటి రమేష్‌బాబు మాట్లాడుతూ 1924లో మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో మధ్య తరగతి కుటుంబంలో వాజపేయ్ జన్మించారన్నారు. ఆయన తన మాటలతో మంత్రముగ్ధులను చేసేవారన్నారు. దేశాన్ని అభివృద్ధి పదంలోకి పరుగులు తీయించిన మనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన అవకాశవాద రాజకీయాలకు దూరమని తెలిపారు. 1999లో ఒక ఓటు తేడాతో లోక్సభలో ఓడిపోయినా హుందాగా తన పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లి అసాధారణ విజయం సాదించారని తెలిపారు. ఆయనకు భారతరత్న అవార్డు రావడం గర్వకారణమని తెలిపారు. బీజేపీ నాయకులు చిలకా రంగయ్య, కన్నా వెంకటేశ్వరు, గోపాలయ్య, కోనేటి ఆయ్యప్ప, భరత్నాయుడ హరీష్ రెడ్డి, ఉత్తమ్‌సింగ్, డిల్లీ, పిల్లారి బత్తెనయ్య, మోహన్‌రావు. గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, పిచ్చాటూరు మండలంలో సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. కీలపూడి పరిధిలో శ్రీ అభయాంజనేయ ఆలయంలో కూరపాటి శంకర్ రెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఆహ్వానించి, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను శంకర్ రెడ్డికి అందించారు. అనంతరం పిచ్చాటూరు ఆర్టీసీ బస్టాండ్ నందు టిడిపి అధ్యక్షులు ఎమ్. తిరుమలరెడ్డి, సురుటుపల్లి చైర్మన్ డి.పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జై సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కూరపాటి శంకర్ రెడ్డి కి హారతులు, గజమాలతో, టపాకాయల పేలుళ్లతో ఆహ్వానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. పిచ్చాటూరు మండలం టీడీపి అధ్యక్షులు ఎమ్. తిరుమల రెడ్డి మాట్లాడుతూ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వంద మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రాజు, సురేష్ బాబు నాయుడు సురేష్ బాబు నాయుడు, బుజ్జి నాయుడు, సుబ్రహ్మణ్యం, రవి, నందగోపాలు, ఏకాంబరం, ఆరుముగం, నాగేంద్రబాబు, చిన్న రాయల్, సుబ్రహ్మణ్యం, రాజేంద్ర రెడ్డి, సుధాకర్, రామాపురం రవి, రామకృష్ణంరాజు, రమేష్, ముని కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గం, వెంకటగిరి పట్టణ అధ్యక్షుడు పాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో, భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు పాల్గొని, అటల్ బిహారీ వాజ్పేయి చేసిన పనులను వివరంగా తెలియజేసి, వారికి ఘన నివాళులు అర్పించారు.

31వ తేదీ లోగా ఆస్తి పన్ను చెల్లించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను చెల్లించాలని పురపాలక కమిషనరు పి.భవానీప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తరువాత చెల్లించే వారు రూ.100కి రూ.2 వంతున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. పురప్రజలు ఇది గమనించి సహకరించాలని ఆయన కోరారు.

అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలో అటల్ బీహార్ వాజ్పేయి జయం తిని పూతలపట్టు మండల బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. టిడిపి నాయకులు గుంటూరు మురళి బిజెపి నాయకులు శంకర్ నాయుడు, భాస్కర్, గోవర్ధన్, బాలాజీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కోట: మండలపరిధిలోని పలు గ్రామాలలో గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోట, విద్యానగర్, తిన్నెలపూడి, చిట్టేడు, రుద్రవరం, అల్లంపాడు, తిమ్మానాయుడు పాలెం, కోటలోని బెరాక, విద్యానగర్ హెూలీప్రేయర్, చెందోడు హెచ్.ఏ.ఎల్.సి తదితర చర్చిలలో క్రీస్తు గీతాలు ఆలపించి పార్థనలు చేశారు. మతగురువులు దైవసందేశాలు అందించారు. విద్యానగర్ లోని హెూలీ ప్రేయర్ చర్చిలో బిషప్ డాక్టర్ ఎం.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు 100 చీరలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ స్వరూప్ డిన్ని తదితరులు పాల్గొన్నారు.

వైయస్ గేటు నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఐరాల: ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు ఐరాల మండలం వై.యస్. గేట్ నందు ఉన్న విశ్వాస ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు.. పాస్టర్ పాల్ రాజ్ ఆధ్వర్యంలో బైబిల్ వాక్య బోధన్ చేశారు.. క్రీస్తు అందరిని కలపడాలని ప్రార్థన నిర్వహించారు.. కార్యక్రమం లో పాస్టర్ లు వి.పాల్, పాస్టర్ అమోస్, పాస్టర్ కుమార్ రెడ్డి, బ్రదర్ రాజేంద్ర, అవార్డ్ సంస్థ డైరెక్టర్ కే.రవి, విశ్వాసులు 200 మంది పాల్గొనారు. కార్యక్రమం లో పాల్గొన విశ్వాసులకు అందరికి టీడీపీ సీనియర్ నాయకులు సోమశేఖర్ నాయుడు, పాల్ రాజ్ సహకారంతో బట్టలు, బెడ్‌షీట్లు పంచి పెట్టారు. వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేశారు.

క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-చిట్టమూరు: క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులందరూ సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో మండలంలోని ఆరూరు ఎంపీటీసీ భార్గవి, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి గిరిబాబు నాయుడు దంపతులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం రాత్రి స్థానిక పెద్ద హరిజనవాడ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో ఆరూరు దంపతులు పాల్గొన్నారు. గ్రామంలోని పెద్ద హరిజన వాడ కుటుంబాలకు ఇరవై వేలు రూపాయలు విలువైన దుస్తులు, పండ్లను పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 9 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా పెద్ద హరిజనవాడలోని ప్రతి కుటుంబానికి క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం అన్ని కుటుంబాలకు దుస్తులు, పండ్లతో పాటు పదివేల రూపాయల విలువైన డిజిటల్ మైక్ సెట్ ను ప్రార్థనా మందిరానికి అందజేశారు.

వినాయక స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం - 1,00,116/- రూపాయలు, (చెక్కు) దాత - లోకేశ్వరి, కుప్పుస్వామి నాయుడు , తెల్లగుండ్లపల్లి, తవణంపల్లి మండలం వాస్తవ్యులు, 1,00,116/- రూపాయలు, దాత - లక్ష్మీదేవి, పులివెందుల, కడప, వాస్తవ్యులు, శ్రీ స్వామి వారి దేవస్థానం వినాయక సదన్ వసతి సముదాయానికి విరాళం - 9,50,000/- రూపాయలు, (డి.డి) దాత - పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, షణ్ముఖ పౌల్ట్రీ ఫార్మ్స్ లక్ష్మయ్య కండిగ, చిత్తూరు, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సర్వీస్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం



విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సర్వీస్ నిర్వహించుకునుటకు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ కంట్రోలర్ రవిచంద్ర తెలిపారు. కార్గో సర్వీస్ నిర్వహించదానికి ఆర్టీసీ యాజమాన్యం అవకాశం కల్పించిందని, మండలంలోని ఆసక్తి గలవారు కార్గో సర్వీస్ కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. కార్గో ఆథరైజ్డ్ పార్సెల్ బుకింగ్ ఏజెంట్ కొరకు ఏ.టీ.ఎం కమర్షియల్ తిరుపతి 7331147268 మరియు ఆర్.ఎం.ఐ పురుషోత్తం 9553855667 నెంబర్లను సంప్రదించాలని చెప్పారు.

చిట్టమూరులో ఘనంగా వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్టమూరు: భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను చిట్టమూరులో గురువారం ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 25న వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని భాజపా చిట్టమూరు మండల మాజీ అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ముద్దురెడ్డి వెంకట సుబ్బారెడ్డి, సుంకర రమణయ్య, పేట నరేష్ రెడ్డి, అంజూరు అంకయ్య,పల్లం వెంకటయ్య, ఏంబేటి రమణయ్య, నీలి సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు గౌడ్, బెజవాడ సుందరరామయ్య, పోలుదాసు ముత్యాలయ్య, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు తోట విజయకుమార్, దువ్వూరు భాను వర్ధన్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, సేవలను స్మరించుకున్నారు. కొత్తగుంట నుండి చిట్టమూరు వరకు ర్యాలీగా వెళ్లి ఆసుపత్రిలో రోగులకు, స్థానిక వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.కొన్నిచోట్ల స్వచ్ఛభారత్ చేపట్టి అటల్ జీ పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంకోసం, భారతమాత సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని, సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధిలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన నిస్వార్ధ ప్రజా సేవకుడని వాజ్‌పేయిపై ప్రశంసలు గుప్పించారు.

తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా మురళీ రెడ్డి

విశాలాంధ్ర-తడ: తిరుపతి జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న తడ మండలం, గ్రద్దగుంట గ్రామానికి చెందిన కామిరెడ్డి మురళీ రెడ్డికి కీలక బాధ్యతలు వరించాయి. ఆయనను తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ పార్టీ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.మురళీ రెడ్డి పార్టీ పట్ల చూపిస్తున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. తన స్వగ్రామమైన గ్రద్దగుంటతో పాటు మండల వ్యాప్తంగా ఆయనకు మంచి పట్టు ఉండటమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని స్థానికులు కొనియాడుతున్నారు. మురళీ రెడ్డి నియామక వార్త తెలియగానే తడ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రద్దగుంట గ్రామస్థులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలువురు ముఖ్య నాయకులు ఆయనకు ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా అభినందనలు తెలియజేశారు. మురళీ రెడ్డి తన వాక్చాతుర్యంతో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మురళీ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా అభివృద్ధికి మరియు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకంతో గ్రద్దగుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

11వ వార్షిక శ్రీ హనుమాన్ చాలీసా మహా యజ్ఞం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 11వ వార్షిక శ్రీ హనుమాన్ చాలీసా మహా యజ్ఞ భజన గానఅమృతం వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమ నిర్వహ కులు ఉదయ్ కుమార్ శర్మ చెన్నై వారు, చిత్తూరుకు చెందిన జగదీష్, భాస్కరరావు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జ్యోతి వెలిగించిన దేవస్థానం చైర్మన్ శ్రీ మణి నాయుడు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం రెడ్డికి నామినేటెడ్ పదవి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదివి రావడం జరిగినది. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ఇంటి వద్ద సమావేశమై, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ముందు ఉంటుందని, ప్రభుత్వం కార్యకర్తలను విస్మరించదని,ఈ సందర్భంగా తెలియజేశారు. మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ సుబ్రహ్మణ్యం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సి ఎస్ రమేష్ రెడ్డి, జై చంద్ర చారి, గోవిందస్వామి తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పాకాల: క్రిస్మస్ వేడుకలను పాకాల మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి, ఏసుక్రీస్తు జననాన్ని తెలియజేసే బొమ్మల కొలువు లను ఏర్పాటు చేశారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గాదంకి జె.జెడ్.పి.హెచ్ చర్చిలో పాస్టర్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి సి.ఎస్.ఐ పాస్టర్ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి పాస్టర్ మోహన్ మాట్లాడుతూ ప్రేమ, కరుణ, క్షమాగుణంలో యేసు క్రీస్తు వలే మాదిరిగా జీవించి భావీకరణను వ్యక్తీకరించాలని చెప్పారు. చిన్నపిల్లలు వివిధ వేషధారణలో అలరింపు చేసారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: క్రిస్మస్ సందర్భంగా వెస్ట్ చర్చ్ లో గురువారం జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను క్రిస్టియన్ సోదర, సోదరీమణుల మధ్య ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కట్ చేసి పాస్టర్ జాన్సన్ కు తినిపించారు. క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ను పాస్టర్ జాన్సన్ ఆశీర్వదించారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. క్రిస్టియన్ల అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ చైర్మన్ భూపతి, వైస్ చైర్మన్ విక్టర్ రాజా రావు, కార్యదర్శి వీపీఎస్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, జనసేన కార్పొరేటర్ ఎస్ కే బాబు, నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అనుబంధ ఆలయాలైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, శ్రీ గోదాదేవి, శ్రీ పెరియాళ్ స్వామి, ఆంజనేయస్వామి, శ్రీకృష్ణ స్వామికి తిరుపతి సరోజినీ దేవి రోడ్డులోని ఓ భక్త కుటుంబం గత 27 సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి, ఉగాది పర్వదినాల ను పురస్కరించుకొని పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కాసరం హరీష్, రితిన్ సాయి పట్టు వస్త్రాలు, అభిషేక ద్రవ్యాలు, పుష్ప మాలలు ఆలయ షరాబు పురుషోత్తమ రెడ్డి ,అర్చక స్వాములు మురళీకృష్ణ, బాలాజీలకు అందజేశారు. ఈ వస్త్రాలను శుక్రవారం అభిషేకం అనంతరం అలంకరిం చనున్నారు.

కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: ప్రగతి కృషీవలుడు ప్రజాసమస్యల పరిష్కార ధీరుడు కూరపాటి శంకర్ రెడ్డి సేవలు అభినందనీయం వరదయ్యపాలెంలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ ఆధ్వర్యంలో అన్నదానం నియోజకవర్గ అభివ ృద్ధికి పరితపిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నియోజక వర్గ టీడీపీ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం అని టీడీపీ నేతలు యుగంధర్ రెడ్డి పన్నెం నిర్మల్, పవన్, దశరథయ్య అన్నారు. వరదయ్యపాలెంలో కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేకు కోసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పవన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జయచంద్రనాయుడు, నరసరాజు, చలపతి నాయుడు, నాగరాజు యాదవ్, అయ్యప్పరెడ్డి నాయకులు శ్రీనునాయుడు, సుబ్బు, కృష్ణమూర్తి రామలింగారెడ్డి, హరి నాయుడు, రఘు, సర్పంచ్ ఎల్లా కిషోర్, దాము రాయల్, ఎస్సీ సెల్ కన్వీనర్ రమణయ్య, రుద్ర, మాజీ సర్పంచులు ఆదిశేషు, రవిరెడ్డి పాల్గొన్నారు

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం బడుగు మాకులపల్లి సమీపంలో ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని పోలీసు వారు స్వాధీనపరుచుకున్నారు. రాళ్ళబుదుగురు పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైడ్‌లో ఆటోలో వెళుతున్న 111.5 లీ మద్యం స్వాధీనం చేసుకుని దాన్ని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగినది. ఈమద్యం విలువ 60 వేల వరకు ఉంటుందని సబ్‌ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు. అక్రమంగా మద్యం తరలించినట్లయితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమావతమ్మ కూరపాటి శంకర్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు తల్లి పిచ్చాటూరు మండల మాజీ ఎంపీపీ కొణిదెల ప్రేమావతమ్మ వారి మొదటి సంవత్సర పుణ్యతిథికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ ప్రేమావతమ్మ ఆత్మకు శాంతి కలగాలని పార్టీకి సేవ చేసిన వాటిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్. తిరుమల రెడ్డి, పల్లి కొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు, కేవిబి పురం మండల క్లస్టర్ ఇంచార్జి మునుస్వామి యాదవ్, సుబ్రహ్మణ్యం, త్యాగరాజు, బుజ్జి నాయుడు, ఎస్ సురేష్ బాబు నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె పండుగలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-రేణిగుంట: పల్లె పండుగలో భాగంగా రేణిగుంట మండలం గురవరాజు పల్లి గ్రామంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ 2.0 పథకంలో భాగంగా రూ.6.25 లక్షల అంచనా వ్యయంతో సి.సి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ప్రతి పల్లెకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి చర్చిలోనూ ఫాదర్లచే ప్రార్థనలు చేసి, ప్రభువు యేసును స్మరించుకున్నారు. ఈ సందర్భం గా క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో సంతోషంగా క్రిస్మస్ వేషధారణలో పండుగను జరుపుకుని, ప్రతి ఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు కుల మతాలకతీతంగా తెలుపుకోవడం జరిగినది.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండలంలోని కోటార్వేడు పంచాయతీ, గుండ్ల హరిజనవాడలో పలు అసంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమంలో ఎస్సై తేజస్విని ఎవరికి ఇలాంటి సమాచారం అందిన తెలియజేయాలని, తప్పు ఆలోచనలు ఉంటే నేటితో మానుకోవాలని హెచ్చరించారు. యువత ముఖ్యంగా డ్రగ్స్‌కి మద్యానికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్, హంస బూత్ కన్వీనర్ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయుడు, మాజీ ఎంపీటీసీ గంగాధరం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటో ఎస్సై హసాంఘిక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై తేజస్విని. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్,హంస, బూత్ కన్వీనర్ చంద్రమోహన్, తెదేపా పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయుడు, మాజీ ఎంపిటిసి గంగాధరం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొగిలి దేవస్థానంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లుకు కొటేషన్ల ఆహ్వానం

విశాలాంధ్ర-బంగారుపాలెం: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం, మొగిలి గ్రామంలో వెలసియున్న శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి వివిధ పనుల కోసం లోయస్ట్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో మునిరాజ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుండి 21 వరకు (11 రోజుల పాటు) వైభవంగా జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని ఈ క్రింది పనులకు దరఖాస్తులు కోరుతున్నారు. ఆలయం లోపల, బయట సున్నం మరియు రంగులు వేయుట.ఆలయ విద్యుత్ దీపాల అలంకరణ. పందిరి అలంకరణ. స్వామివారి ఉత్సవమూర్తుల అలంకరణకు పూలమాలల సరఫరా. ఆసక్తి కలిగిన వారు తమ కొటేషన్లను ఈ నెల 31వ తేదీ లోపు దేవస్థాన కార్యాలయంలో సమర్పించాలని ఈవో సూచించారు. పూర్తి వివరాల కోసం ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

సోలార్ ప్లాంట్‌పై అవగాహన

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం కడపల్లి వద్ద సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో శ్రీనివాసరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా కడపల్లి కి వెళ్ళిన ఆయన అక్కడివారికి సోలార్ ప్లాంట్ నిర్మించటం వలన కలిగే లాభాలను వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ ప్లాంట్‌ను నిర్మించినట్లయితే చుట్టుపక్కల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సహకారాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా వారిని కోరడం జరిగినది.

కాలూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం సి. మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని కాలూరు గ్రామంలో ఏసుప్రభువు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చ్ పాస్టర్ ఆనంద్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరైన సి.మలవరం గ్రామపంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి తిమ్మారెడ్డి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి భక్తులకు పంచారు.అనంతరం మహిళలకు చీరలు, పిల్లలకు స్టీల్ క్యారీలు, పెద్దలకు దుప్పట్లు పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, క్రిస్మస్ సందేశంగా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారు.

దుర్గ సముద్రంలో ఘనంగా ధనుర్మాస మహెూత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఆధ్యాత్మిక భక్తి భావంతోనే లోక కళ్యాణం సుఖమే జీవితం సాధ్యమని ప్రముఖ నంది అవార్డు గ్రహీత, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చక్రధర్ సిద్ధాంతి, జానపద వృత్తి కళాకారుల సంగం వ్యవస్థాపక అధ్యక్షులు పులిమామిడి యాదగిరి, పూతలపట్టు సీఐ గోపీనాథ్, తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ లు అన్నారు. ధనుర్మాసనం పురస్కరించుకొని దుర్గ సముద్రం జగనన్న కాలనీ వద్ద గుండాలా గంగమ్మ ఆలయ ధర్మకర్త కామసాని నరసింహారెడ్డి రత్నమ్మ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందఠరేగా నిర్వహించిన కోలాట మహెూత్సవాలు కోలహలంగా సాగాయి. అన్నమయ్య త్యాగయ్య కనకదాసు అన్నమయ్య త్యాగయ్య కనకదాసు కీర్తనలు, కోలాటాలు భజనలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నాటి పూర్వికులు మనకు అందించిన భక్తి భావాన్ని భావితరాలకు అందిస్తూ గ్రామ దేవతల పూజలు, ఉత్సవాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జానపద గుత్తి కళాకారుల సంఘం నాయకులు మునీంద్ర, సాఫ్ట్వేర్ ఇంజనీర్ కేశవులు, కోలాటం గురు, అనిల్, వాసు దంపతులు, గాజుల రవి రాయల్, మురగయ్య, ఆర్ సి పురం మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు గుణసుందరి, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి పార్టీనికి పునాది వాజపేయి

విశాలాంధ్ర-దక్కిలి: బిజెపి పార్టీని మొట్టమొదట వాజపేయి గట్టి పునాది వేశారని వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్, ఎస్ఎస్ ఆర్.నాయుడు పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బీహార్ వాజపేయి చేసిన పనులను వివరంగా తెలియజేశారు. అనంతరం చిత్ర పటంకు ఘన నివాళులు అలర్పించారు. దక్కిలి మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు అధ్యక్షులు వివిధ మోక్ష అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.